విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
బుధవారం 10 సెప్టెంబర్ 2025

# సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభను జయప్రదం చేయండి

పుట్టపర్తి, సెప్టెంబర్ 9 (అనంత ప్రభ)

గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పుల్లో కూరుకుపోయి ఉపిరి అందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆక్సిజన్ అందిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.

పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మార్కెట్ యార్డ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కొత్త చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప కొండప్ప గారి హరిప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి ఈ రాష్ట్రాన్ని ఐసీయూ లోకి నేట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90% అమలు చేశామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలపడానికి అనంతపురంలో నిర్వహించిన విజయోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుంచి 350 వాహనాలకు పైగా ఏర్పాటు చేశామని అనంతపురంలో జరిగే ముఖ్యమంత్రి విజయోత్సవ సభకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలను వసతులను ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ ఈ సభకు హాజరై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ,బీజేపీ అధ్యక్షులు మాధవ్ తో పాటు కూటమి ప్రభుత్వానికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలపాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ ,డైరెక్టర్లు లక్ష్మీదేవి, ముసలత్ అహమ్మద్ నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్



పథకాలను సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి రెండో సమానంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం అనంతపురం కు విచ్చేస్తున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వేలాదిమంది కూటమి పార్టీల కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలపాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా కోరారు.నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సింగిల్ విండో పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ ,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, రాష్ట్ర డైరెక్టర్లు కురువ శ్రీనివాసులు వలిపి శ్రీనివాసులు , సాగునీటి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, బిజెపి నాయకులు శేషాద్రి నాయుడు ,దివ్య తేజ ,మాజీ సర్పంచులు అరుణా చౌదరి మాణిక్యం బాబా , బైరాపురం సర్పంచ్ రవి ,బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప ,పోతులకుంట సూర్యనారాయణ, శేషప్ప ,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ , కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పీటీసీ గఫూర్, శివప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంగన్న శివయ్య నాగేంద్రప్రసాద్ , కొత్త చెరువు మండల సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు , బండ్లపల్లి , తలమర్ల , పుట్టపర్తి ,బుక్కపట్నం ,ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు, మార్కెట్ యార్డ్ పాలక వర్గ సభ్యులు,కూటమి పార్టీల టీడీపీ,జన సేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అనంతలో హోరెత్తిన 'అన్నదాత పోరు'



అనంతపురం, సెప్టెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి వివిధ జిల్లా నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వరకు భారీగా ర్యాలీ గా వెళ్లి ఆర్డీవో గారికి రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మరీ ముఖ్యంగా యూరియా దొరక్క వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రం ఇచ్చిన అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంతవెంకట్రాంరెడ్డి గారు, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు మరియు జిల్లా నాయకులు, రైతులు కార్యకర్తలు.

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు మీడియ సమావేశంలో మాట్లాడుతూ..రైతులకు పంటలను పండించడానికి కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుండి ఒక్క సంచి కూడా యూరియా దొరకడం లేదు, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కూడా లేదు, సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు రైతులు యూరియా కోసం ధర్నా చేస్తే రైతులను అరెస్ట్ చేయండి అని చెప్తున్నాడు, ఇదేం దుర్మార్గమైన పాలన? వైయస్ఆర్ సీపీ రైతులకు అండగా ఉంటూ రైతుల సమస్యల పైన ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడానికి వస్తే డ్రోన్ తో వీడియోలు తీపిస్తున్నారు..కూటమి ప్రభుత్వనికి అండగా కేంద్ర ప్రభుత్వం ఉన్నా కూడా రైతులకు యూరియా అందించలేకపోతున్నారు,యూరియా సహా రైతులుకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ ను నియత్రించాలి, ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఉచిత పంటల భీమాను పునరుద్ధరించి అందరకి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు..రైతన్నకు బాసటగా వైయస్ఆర్ సీపీ ఉంటదని చెప్పారు..ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రైతులకు అండగా ఉ ంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కో కన్వీనర్, వై-యస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి "సూపర్- 6 "విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరండి

- ఉరవకొండ అభివృద్ధి పయ్యావులతోనే సాధ్యం
- సూపర్ సిక్స్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు
- సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ నేటితరం హీరో చంద్రబాబే
- మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ కురుగుంట అరవకూరు ప్రసాద్



కూడేరు, సెప్టెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిఎంఆర్ గ్రౌండ్ లో 10-9-2025 న తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ విజయోత్సవ సభకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు శ్రీనివాసులు సూచన మేరకు ఉరవకొండ నియోజకవర్గం నుండి అనంతలో జిఎంఆర్ గ్రౌండ్ లో జరుగు సూపర్ సిక్స్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిస్తున్న నేపథ్యంలో కూడేరు మండల తేదేపా నాయకులు మాజీ ఎంపీపీ, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు అరవకూరు బ్రహ్మయ్య ,మరియు మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ అరవకూరు కురుగుంట ప్రసాద్ అధ్యక్షతన రాష్ట్ర ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ విజయోత్సవ సభకు స్థానిక కూడేరు మండలం నుండి కార్యకర్తలు పార్టీ అభిమా నులు సూపర్ సిక్స్ విజయోత్సవ సభకు ముందస్తుగానే పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.అనంతరం మాజీ ఎంపీపీ ఆరవకూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా నడుపు ఈ రాష్ట్రానికి సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ నేటి తరం హీరో చంద్రబాబు నాయుడు అని అదే బాటలోనే ఉరవకొండ నియోజకవర్గం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పయనిస్తూ ఉరవకొండ నియోజకవర్గం యెక్క అభివృద్ధి మంత్రి పయ్యావుల బ్రదర్స్ తోనే సాధ్యంమని మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, మాజీ ఎంపీపీ జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, బిజెపి నాయకులు మరియు తెలుగుదేశం నాయకులు తదితరులు ఉన్నారు

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం కోసం ధర్మవరం బీజేపీ సన్నాహకాలు



ధర్మవరం, సెప్టెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం ఈనెల పదవ తారీఖున సూపర్ సిక్స్-సూపర్ హిట్ అనే కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం, జనసేన, బి.జె.పి.పార్టీల,కలసి ప్రతి ఒక నియోజకవర్గం సెప్టెంబర్ 09:- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివ-ర్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, సెప్టెంబర్ పదవ తేదీన అనంతపురంనగరంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం చేయడానికి ధర్మవరం నియోజకవర్గంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం రూరల్ మండలాల్లోని బీజేపీ పార్టీ కార్యాలయాల్లో ప్రత్యేక సన్నాహక సమావేశాలు నిర్వహించబడ్డాయి. సమావేశాలకు ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర చర్చ జరిగింది. జన సమీకరణ, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు మరియు స్థానిక నాయకత్వంతో సమన్వయం వంటి అంశాలపై విశదీకరణగా చర్చించారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,"సెప్టెంబర్ పదవ న అనంతపురంలో జరుగనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి కానుంది. ఈ సభ ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాల ప్రాముఖ్యతను ప్రజలకు విపులంగా తెలియజేయడం జరుగుతుంది. వివక్షలేని సంక్షేమం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు అవుతున్నాయి. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో వ్యవహరించి, సభ ప్రారంభానికి ముందుగానే నిర్ణయించిన సమయానికి ధర్మవరం నియోజకవర్గం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ వద్ద హాజరు కావాలి." అని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రతి ఒక్కరికీ సంక్షేమం చేరాలని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా నడిపించడంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ఎంతో కీలకమని హరీష్ బాబు పునరుద్ఘాటించారు. ఈ సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు చేరవేసేలా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభలో సేవ్ ఆర్డీటీపై ప్రసంగించాలి : సాకే హరి

- సీఎంకు వినతి పత్రం ఇవ్వకుండా అడ్డగింపులు అన్యాయం,
- సూపర్ సిక్స్ సభలో తెదేపా నాయకులు మాట్లాడాలి




అనంతపురం, సెప్టెంబర్ 9 (అనంత ప్రభ)

ఉమ్మడి జిల్లా పేద ప్రజలకు సకల సేవలు చేసిన ఆర్డీటీ గురించి సూపర్ సిక్స్ సభలో మాట్లాడాలని ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక నాయకులు సాకే హరి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి అఖిలపక్ష కమిటీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. 1969 నుండి పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాల్లో సేవలందించిన ఆర్డీటీని రక్షించుకోవడం అందరి బాధ్యతన్నారు.ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా అడ్డగించడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. వెనకబడిన వర్గాల్లో పేదరిక నిర్మూలన,సామాజిక చైతన్యం తీసుకురావడంలో మొదట పాత్ర ఆర్డీటీదే అన్నారు.పేద ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న ఆర్డీటీకి వెంటనే ఎఫ్,సి,ఆర్,ఏ మంజూరు చేయాలన్నారు.ఇప్పటికే పలు రకాలుగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలు చేస్తూ ఎంపీలు,మంత్రులకు ఆర్డీటీని కాపాడాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించిన ఆర్డీటీ తరలిపోకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు అఖిలపక్ష కమిటీ పొలికేక ఎస్సీ ఎస్టీ బృందం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తామని జిల్లా కలెక్టర్,ఎస్పీ,మంత్రులను పదేపదే కోరినప్పటికీ ఆంక్షలు,అడ్డగింపులు నిర్లక్ష్యపు ధోరణి కనబరచడం బాధాకరమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా హాజరై జరుగుతున్న సూపర్ సిక్స్ సభలో ఉమ్మడి జిల్లా పేద ప్రజలకు అతి ముఖ్యమైన ఆర్డీటీ అంశంపై మాట్లాడాలని కోరుతున్నాం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడో సారి జిల్లాకు వస-్తున్నారని వచ్చిన ప్రతిసారి ఆర్డీటీ విషయంపై వినతి పత్రం ఇస్తామంటే అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తూ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు.రేపు జరిగే సూపర్ సిక్స్ సభ ప్రాంగణం దగ్గరకు శాంతియుతంగా వెళ్లి ఆర్డీటీని కాపాడాలని వినతి పత్రం ఇస్తామని ఇందుకు పోలీసులు ప్రభుత్వం సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కేపీ రాజు,సుగమంచి శ్రీనివాసులు,సాకే ముసలన్న,తాడిమర్రి శివన్న,సాకే గోవర్ధన్,రామకృష్ణ,రాకెట్ల సూర్యనారాయణ,కేశగాళ్ళ ప్రసాద్,శ్రీధర్,నరేంద్ర,అంకె హరి, జయరామ్, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి మీటింగ్ కి 2987 ప్రభుత్వ ఆర్టీసీ బస్సులా..?



కూడేరు, సెప్టెంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురంలో జరుగు సూపర్ సిక్స్ సభకు 2987 ప్రభుత్వ ఆర్టీసీ బస్సులను వినియోగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ... వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిమ్మల్ని మీరు డబ్బులు కొట్టుకోవడానికి పొగిడించుకోవడానికి ప్రజాధనాన్ని ఎలా దుర్వినియోగం చేస్తారంటూ మంజునాథ్ రెడ్డి ప్రశ్నించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్భాటాలకు హద్దులు లేకుండా పోతున్నాయని ప్రజలకు ప్రజలకు ఇచ్చిన 100 హామీల సంగతి ఏంటని ప్రజలకు చేసింది శూన్యం కానీ మరి ఏ మొహం పెట్టుకొని సూపర్ హిట్ అనే మీటింగ్లు పెట్టుకొని మీ డబ్బాలు కొట్టుకోవడానికే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ లక్షల కోట్లు అప్పుచేసి ప్రజలను, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేయొద్దని దాదాపుగా 2987 ఆర్టీసీ బస్సులలో ప్రజలను మహిళా సంఘాలను మహిళలను బలవంతంగా మీటింగ్కు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులకు కావాల్సిన యూరియా ఇవ్వడానికి చేతకాలేదు కానీ కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాకు గత సంవత్సరానికి సంబంధించిన ఇన్సూరెన్స్ ను... సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభలో ప్రకటించాలంటూ రైతులు ఇన్సూరెన్స్ పై ఇన్పుట్ సబ్సిడీలపై ప్రసంగించాలంటూ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి అన్నారు.

